నేటి సంచికతో విశ్వావసు నామ సంవత్సర ఉగాది పంచాంగం అందుకోండి.

నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

ఉగాది శుభాకాంక్షలు

NAMASTE TELANGANA

కథ మారింది.. కల చెదిరింది

అమెరికాలో ఉన్న మనోళ్లలో ఉద్యోగ అభద్రత

ట్రంప్ ఆంక్షలతో ఉక్కిరి బిక్కిరి..

వెంటాడుతున్న డిపోర్టేషన్ ముప్పు

ఆదివారం SUNDAY 30.3.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+ 52 పేజీల ఆదివారం అనుబంధం Pages: 14+52 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 274 ‖ వెల (Price) రూ.8.00

ఆదివారం, సూర్యోదయం: 6-12, సూర్యాస్తమయం: 6-29. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసం శుక్ల పక్షం తిథి: పాడ్యమి పగలు 12-49 వరకు. నక్షత్రం: రేవతి సాయంత్రం 4-34 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: సాయంత్రం 4-56 నుంచి సాయంత్రం 6-27 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-50 నుంచి సాయంత్రం 5-39 వరకు. అమృతకాలం: పగలు 2-27 నుంచి పగలు 3-52 వరకు. శ్రీరామ (వసంత) నవరాత్రుల ప్రారంభం.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

కోదాడ! ఏదీ నీళ్ల జాడ!! • **పాలమంతా పాక్కిలి..**

సాక్షాత్తూ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సతీమణి, ఎమ్మెల్యే పద్మావతి ప్రాతినిధ్యం వహిస్తున్న కోదాడ నియోజకవర్గంలో ఎస్సారెస్పీ ఆయకట్టుకు చుక్కనీరు కూడా అందక పంటలన్నీ చేతికిరాకుండా పోతున్నాయి. మోతె, నడిగూడెం, మునగాల ఈ మూడు మండలాల పరిధిలోనే 42 వేల ఎకరాల్లో పంటలు వేస్తే ఏకంగా 38 వేల ఎకరాలు ఎండిపోయాయి. పొక్కిలిలా మారిన తన పొలాన్ని చూపిస్తూ ఆవేదన వ్యక్తం చేస్తున్న మోతె మండలం లాల్‌తండాకు చెందిన రైతు బానోతు వీరన్న.

హెలికాప్టరా.. పల్లెవెలుగు బస్సా? • **ఉత్తమ్ నాన్‌స్టాప్!!**

ఏదైనా అతి ముఖ్యమైన ప్రజోపయోగ కార్యక్రమం కోసమో.. అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడో పర్యటనల కోసం వాడాల్సిన హెలికాప్టర్‌ను మన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పల్లె వెలుగు బస్సులా మార్చేశారు. చిన్నచిన్న కార్యక్రమాలకు సైతం గాల్లో గిరగిరా చక్కర్లు కొట్టుకుంటూ వస్తున్నారు. కేవలం రెండు కిలోమీటర్ల దూరానికి సైతం హెలికాప్టర్‌లోనే వెళ్లి 'ఔరా' అనిపించారు.

పాలమూరుపై పగ ..కల్వకుర్తికి దగా

సొంత జిల్లాకు సీఎం ద్రోహం

16 నెలల్లో తట్టెడు మట్టెత్తకుండా నిర్లక్ష్యం

కేసీఆర్ ప్రభుత్వంలో పూర్తయిన కాల్వల టెండర్లను రద్దు చేసిన కాంగ్రెస్

తాజా రేట్ల ప్రకారం ఖజానాపై అదనంగా రూ.1350 కోట్ల భారం

3.5 కిలోమీటర్ల పని పూర్తిచేస్తే కరివెన దాకా జలాల పరవళ్లు

సర్కారు నిర్వాకంతో చేజారిన 20-25 టీఎంసీల వినియోగం

కల్వకుర్తి కింద ప్రశ్నార్థకంగా 2 లక్షల ఎకరాల ఆయకట్టు

ముందుచూపుతో ఏదుల, వట్టెం వద్ద తూములు ఏర్పాటు చేసిన కేసీఆర్

పాలమూరు మోటర్లు నడిస్తే కల్వకుర్తి పూర్తి ఆయకట్టుకూ జీవం



(గుండాల కృష్ణ/మ్యాకం రవికుమార్)

హైదరాబాద్/సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, మార్చి 29 (నమస్తే తెలంగాణ): భూ సేకరణ సమస్యలు.. కోర్టు వివాదాలు.. గ్రీన్‌ట్రిబ్యునల్ చిక్కుముళ్లు.. ఇలా ఒకటేమిటి! పాలమూరు రైతాంగ తలరాతను మార్చేందుకు కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ఎదుర్కొన్న బాలారిష్టాలు రాసుకుంటే రామాయణ మంత! తాగునీటి కోసమేనని గ్రీన్‌ట్రిబ్యునల్‌కు నచ్చజెప్పుకొని, ఒక్కో చిక్కుముడి విప్పుకుంటూ క్లిష్టమైన సవాళ్లను సైతం అధిగమించిన కేసీఆర్ ప్రభుత్వం కృష్ణమ్మను ఎత్తిపోసింది. కానీ, 'అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని' అన్నట్టు కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలమూరు ప్రాజెక్టును పూర్తి చేయాలనే చిత్తశుద్ధి లోపించింది. ఫలితంగా ఒకవైపు ఆంధ్రప్రదేశ్ కోటాకు మించి కృష్ణాజలాలను తరలించుకుపోతున్నా, ›2వ పేజీలో

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా ప్రధానంగా వట్టెం, కరివెన, ఉద్దండాపూర్ రిజర్వాయర్ల కిందనే ఆయకట్టు ఉన్నది. అందుకే కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే కాల్వలకు సైతం టెండర్లు పిలిచి, భూసేకరణ మొదలుపెట్టారు. కానీ, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా రూ.9వేల కోట్ల విలువైన టెండర్లను రద్దు చేసి, పనులను అటకెక్కించింది. దీంతో 16 నెలలుగా తట్టెడు మట్టి పని కూడా జరగలేదు. ఒకవైపు పనులు ఆగిపోవడంతో ఆయకట్టుకు నీళ్లందకపోగా, మరోవైపు రూ.9వేల కోట్ల విలువైన పనుల అంచనా విలువ 16 నెలలు జాప్యం కావడంతో అదనంగా 10-15% అంటే సుమారు రూ.1,350 కోట్ల మేర పెరిగినట్టు అంచనా.

కక్షగట్టి... పక్కనబెట్టి...

వెంకటాద్రి రిజర్వాయర్ కింద కాల్వల నిర్మాణానికి రూ.454.56 కోట్లతో టెండర్లు పూర్తయ్యాయి. వీటిని కొనసాగించి ఉంటే నాగర్‌కర్నూల్ జిల్లాలో 1.33 లక్షల ఎకరాల ఆయకట్టు సాగునీరు అందేది.

కురుమూర్తిరాయ రిజర్వాయర్ కింద కాల్వల పనులకు కేసీఆర్ ప్రభుత్వం రూ.1,469 కోట్లతో టెండర్లను పూర్తి చేసింది. ఇవే పనులు ముందుకు సాగి ఉంటే నాగర్‌కర్నూల్ జిల్లాలోని 1.51 లక్షల ఎకరాలకు సాగునీరు అందే బృహత్తర కార్యక్రమం మొదలయ్యేది.

ఉద్దండాపూర్ కింద కాల్వల నిర్మాణానికి రూ.5,600 కోట్లతో టెండర్లు గతంలోనే పూర్తయ్యాయి. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వాటిని రద్దు చేయకుండా పనులు ముందుకు తీసుకుపోతే... అసలు సాగునీరు అంటే తెలియని రంగారెడ్డి జిల్లాలోని ఆమనగల్లు, వికారాబాద్‌లోని... మండలాల పరిధిలో ఉన్న ఎనిమిది లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందనే భరోసా వచ్చేది.

కాంగ్రెస్ కక్ష.. బీజేపీ వివక్ష..!

- తెలంగాణ ప్రయోజనాలు పట్టని పార్టీలు
- 'పాలమూరు'పై కేంద్రం కుంటిసాకులు
- కోర్టు వివాదాల్లో ఉన్నా పక్క రాష్ట్రాల ప్రాజెక్టులకు వెనువెంటే అనుమతులు ›2
- అప్పర్‌తుంగ, అప్పర్‌భద్రనే సజీవసాక్ష్యాలు
- పీఆర్ఎల్ఎస్ఐకి మాత్రం అనేక కొర్రీలు
- మీనమేషాలు లెక్కిస్తున్న కాంగ్రెస్ సర్కారు
- కేసీఆర్‌కు క్రెడిట్ దక్కుతుందనే శీతకన్ను

ఇప్పటికి రాలిన మట్టిపూలు 465 ›8

ఇద్దరు రైతుల ఆత్మహత్య

బిగుబడులు రాక అప్పులతో మనస్తాపం

ఆదిలాబాద్, భూపాలపల్లిలో విషాదం

రోడ్డుప్రమాదంలో ఐపీఎస్ దుర్మరణం

శ్రీశైలం నుంచి హైదరాబాద్‌కు వస్తూ కారును ఢీకొన్న బస్సు ›11

అక్కడికక్కడే మహారాష్ట్ర క్యాడర్ అధికారి సుధాకర్ పఠారే మృతి

సెమిస్టరంతా పరిశ్రమల్లోనే

కొత్తగా అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ కోర్సులు

3 నెలల అప్రెంటిస్‌షిప్‌నకు 10 క్రెడిట్లు, స్టైపెండ్

మార్గదర్శకాలను విడుదల చేసిన యూజీసీ ›7

అనారోగ్యంతో గురుకుల విద్యార్థి మృతి

ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంతో నిఖిల్ చనిపోయాడని బంధువుల ధర్నా

బాలుడి మృతదేహంతో నల్లవాగు గురుకులం ముట్టడికి యత్నం

ఈ పాపం సర్కారుదే: హరీశ్ ›11

ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న హెచ్‌సీయూ విద్యార్థులు

సీఎంపై ఎన్ఎస్‌యూఐ ఫైర్

గుంటనక్క వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యం

హెచ్‌సీయూ భూములను కాపాడుకుంటం ›8

కాంగ్రెస్ విద్యార్థి సంఘం నేతల స్పష్టీకరణ

రాష్ట్రంలో రాబందుల పాలన

- ప్రశ్నిస్తున్న గొంతులను నొక్కుతున్నారు
- రాజకీయ ప్రయోజనాలకే సైబర్ సెక్యూరిటీ
- రేవంత్ బ్రదర్స్‌పై సైబర్ పెట్రోలింగ్ చేయాలి
- బాధితుడు, నిందితుడులా రేవంత్‌రెడ్డి తీరు
- తప్పచేసిన అధికారులను వదిలిపెట్టబోం
- బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హెచ్చరిక

హైదరాబాద్, మార్చి 29 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో రాబందుల పాలన కొనసాగుతున్నదని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. రాజ్యాంగాన్ని రక్షించాల్సిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హోంశాఖను తన దగ్గర పెట్టుకొని వ్యవస్థలను ధ్వంసం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ ప్రజల పక్షాన అటు అసెంబ్లీలో ఇటు ప్రజాక్షేత్రంలో ›11వ పేజీలో

ఉగాదినాడే 'బార్లా'!

45 కొత్త బార్లకు రేవంత్ సర్కారు గ్రీన్‌సిగ్నల్!

నేడే నోటిఫికేషన్ విడుదలకు ఏర్పాట్లు

గ్రామీణ ప్రాంతాల్లో 25, పట్టణ ప్రాంతాల్లో 20

రాబడే ప్రామాణికంగా ఆయా ప్రాంతాల ఎంపిక

ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.27,623 కోట్ల ఆదాయం రాబట్టే దిశగా ప్రభుత్వం 'మంద'డుగు

ఎలైట్ బార్లతో మరో నోటిఫికేషన్: ఎక్సైజ్ శాఖ

హైదరాబాద్, మార్చి 29 (నమస్తే తెలంగాణ) : ఉగాది రోజున ప్రతి ఇంటా షడ్రుచుల మిళితమైన పచ్చడిని సేవిస్తూ ఆధ్యాత్మిక వాతావరణంలో గడిపే ప్రజలకు రేవంత్ సర్కారు మరో రుచిని చూపెట్టేందుకు సిద్ధమైంది. ఈ ఆర్థిక సంవత్సరం (2025-26)లో రూ.27,623.36 కోట్ల ఎక్సైజ్ ఆదాయం రాబట్టాలని బడ్జెట్‌లో ప్రకటించిన మేరకు సరిగ్గా పది రోజులు తిరక్క ముందే తొలి అడుగు వేసింది. గల్లా పెట్టె నింపుకోవడమే లక్ష్యంగా రాష్ట్రంలో 45 కొత్త బార్లకు అనుమతులిచ్చేందుకు నేడే ముహూర్తం పెట్టింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో కలిపి తొలిదశలో 45 కొత్త బార్లకు లైసెన్స్‌లు ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు నేడు(ఉగాది రోజున) నోటిఫికేషన్ జారీ చేసేందుకు అన్ని లాంఛనాలు పూర్తిచేసింది. రాబడి ఎక్కువగా ఉన్న ప్రాంతాలను ప్రామాణికంగా తీసుకొని హెచ్ ఎండీఏ పరిధిలో 20, గ్రామీణ ప్రాంతాల్లో 25 బార్ల ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ›2వ పేజీలో

సర్కారుపై వీఆర్వోల ఆగ్రహం

జీపీవో జాబ్ చార్ట్, అర్హత ఉత్తర్వులపై నిరసన

పాత సర్వీస్ విస్మరణ, పరీక్ష నిర్వహణపై గుస్సా

జీవోలో మార్పులకు డిమాండ్.. కాదని ముందుకెళ్తే ఉద్యమమే: టీవీఆర్వో జేఏసీ ›2

మరో 17 మంది నక్సల్స్ మృతి

ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్.. నలుగురు జవాన్లకు గాయాలు

మృతుల్లో ఎస్‌జడ్‌సీఎం జగదీశ్, 11 మంది మహిళలు ›7